విశాలాంధ్ర కృష్ణా జిల్లా

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-మచిలీపట్నం: బాలల హక్కుల పరిరక్షణ ప్రభుత్వం, తల్లిదండ్రులు, సమాజం, ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణా సారిక సూచించారు. 'నల్సా' (మాదకద్రవ్య బాధితులకు న్యాయ సేవలు, మాదకద్రవ్యాల ముప్పు నిర్మూలన) పథకం, నల్సా (పిల్లలు వారి రక్షణ కోసం స్నేహపూర్వక న్యాయసేవలు) పథకం ఆంధ్రప్రదేశ్ న్యాయసేవాధికార సేవాసంస్థ, కృష్ణాజిల్లా పరిపాలన యంత్రాంగం, సంయుక్త ఆధ్వర్యంలో 'సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, జాతీయ న్యాయసేవాధికార సేవా సంస్థ, రాష్ట్ర న్యాయసేవాధికార సేవా సంస్థల ఆదేశాల మేరకు నూతన తరహా న్యాయ సేవల శిభిరం మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో శనివారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బాల బాలికల హక్కులు, జువైనల్ ఆక్ట్, ఫోక్సో చట్టం, బాల బాలికలకు న్యాయ సహాయం గూర్చి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి దేవి శ్రీ సాయి వాణి వివరించారు. తర్వాత మొబైల్ కోర్టు న్యాయమూర్తి ఎం. వెంకట వాహిని మాట్లాడుతూ, బాల బాలికలకు సంపూర్ణ ఆరోగ్యం,నాణ్యమైన ఉచిత విద్య, ఆడుకోవడం, వినోదం, పరిశుభ్రమైన తాగునీరు, పోషకాహారం, గౌరవం, సమానత్వం,భావ వ్యక్తీకరణ,సమాన విద్యావకాశాలు, స్వేచ్ఛగా ఆలోచించడం,మానసిక,శారీరక వేధింపుల నుంచి విముక్తి, ప్రేమ,ఆప్యాయతలు,సామాజిక భద్రత. ఎంతో ప్రాముఖ్యమైనదిన్నారు. అనంతరం మొదటి అదనపు జడ్జి చిన్నంశెట్టి రాజు మాట్లాడుతూ, డ్రగ్స్?కు బానిసలై ఉగ్రవాదులుగా మారుతున్న వారెంతో మంది సమాజానికి చీడపురుగుల్లా తయారవుతున్నారన్నారు. తర్వాత దిశా డి.ఎస్.పి రాజీవ్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో యాంటీ ర్యాగింగ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ నివారణ సమర్థవంతంగా అమలు చేసేమన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారిణి తాహెరా సుల్తానా, రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్, మచిలీపట్నం బార్ అసోసియేషన్ కార్యదర్శి చీలి ముసలయ్యలు యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాలు వినిమయం, నివారణ చర్యలు, చట్టపరమైన శిక్షలు తదితర అంశాలపై ప్రసంగించారు. లీగల్ సర్వీసెస్ క్యాంపు మాడ్యుల్‌లో భాగంగా ప్రభుత్వ స్టాళ్లను ఆయా శాఖల అధికారులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు, పథకాలు, కార్యక్రమాల గురించి వివరించారు. స్టాళ్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణా సారికా, మొదటి అదనపు న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు, పదవ అడిషనల్ జడ్జ్ నరసింహమూర్తి, సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి : జెడ్జీ విజయలక్ష్మి

విశాలాంధ్ర-గన్నవరం : మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శనివారం గన్నవరం మండల పరిషత్ కార్యాలయంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ దాసరి భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథులుగా విచ్చేసిన గన్నవరం మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శిరీష చట్టాల గురించి, మహిళల రక్షణకు ఉన్న ప్రతేక చట్టాలగురించి, రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కుల గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, న్యాయవాదులు విమల్‌కుమార్, క్లైవ్, అంగన్వాడి సభ్యులు, వెలుగు సభ్యులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

22న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిచే టిడ్కో ఫ్లాట్ల ప్రారంభం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 22న ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి చేతుల మీదుగా టిడ్కో ఇళ్ల పంపిణీ చేస్తునట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. శనివారం స్థానిక రూరల్ మండలంలోని మల్లాయిపాలెంలోని టిడ్కో ఫ్లాట్లు, జగనన్న హౌసింగ్ కాలనీను ఎమ్మెల్యే కొడాలి నాని, కలెక్టర్ రంజిత్ బాషతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్, నేడు జగన్‌మోహన్‌రెడ్డిలు పెద్ద మనసుతోనే, పేదల సొంతింటి కల నిజం చేశారన్నారు. జగనన్న కాలనీ, టిడ్కో ఫ్లాట్ల నిర్మాణాలకు టీడీపీ ఎంత నిధులు విడుదల చేసింది, తమ హయాంలో ఎంత ఖర్చు చేశామో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్వయంగా ప్రకటిస్తారన్నారు. ఎన్నికల నాటికి జగనన్న కాలనీలో కూడా పూర్తిస్థాయి మౌలిక వసతులతో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. జగనన్న కాలనీలో మెటల్ రోడ్ల నిర్మాణాలకు ఇప్పటికే రూ.9.40 కోట్లు మంజూరయ్యాయన్నారు. అసెంబ్లీ సమావేశాల వల్ల కుదరని పక్షంలో ఏప్రిల్ మొదటి వారంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు ఫ్లాట్లను అప్పగిస్తారన్నారు. 16 వేల కుటుంబాలకు సకల వసతులతో కొత్త గుడివాడని సృష్టించామని కలెక్టర్ రంజిత్ బాష అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పద్మావతి, జిల్లా హౌసింగ్ అధికారి చిన్నోడు, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ప్రభుత్వ శాఖల అధికారులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

వృత్తి పట్ల జాగ్రత్త వహించండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మచిలీపట్నం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం భాస్కరరావు అధ్యక్షతన లైన్ మెన్ దివాస్ ను స్థానిక పోర్ట్ రోడ్ లో గల అవతార్ మెహర్ బాబా ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని)హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది ప్రత్యేకంగా తుఫాన్ సమయాల్లో కోవిడ్ సమయాల్లో చేసిన సేవలు వెలకట్టలేనిది అని కొనియాడారు.24 గంటలు విధులు నిర్వర్తిస్తుంటారు కాబట్టి తగు భద్రతలు పాటిస్తూ విధులు నిర్వర్తించమని సూచించారు. డివిజన్ నందు 120 మంది జె ఎల్ ఎం కు డిజిటల్ టెస్టర్స్ గాను 60 వేల రూపాయల మొత్తాన్ని తన సొంత అకౌంట్ నుండి ఇచ్చినారు. అదేవిధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి మెరిటోరియస్ అవార్డులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లో గల ఏడీలు, ఏఈలు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ నాయకులు ధర్నా

విశాలాంధ్ర-కూచిపూడి : ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని శనివారం ఏపీటీఎఫ్ నాయకులు మొవ్వ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రాన్ని తహశీల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్‌కి అందజేశారు. ఆ యూనియన్ నిర్వహిస్తున్న దశలవారి పోరాటాలలో భాగంగా పాత తాలూకా కేంద్రమైన మొవ్వలో నిర్వహించిన ఈధర్నాకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ఎన్ సోమేశ్వరమ్మ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ కార్యదర్శి ఇవి రామారావు, ఆర్ బాలాజీ, ఎండి ఇంతియాజ్, ఎల్ శ్రీనివాసరావు, కే నాగరాజు, వి కృష్ణారావు, ఎం ఏ సకలాని, ఏ సురేష్, గిరిధర్ పి లక్ష్మేశ్వరరావు తదితరులు పాల్గొనగా వీరికి ఎన్జీవోల అసోసియేషన్ సంఘీభావం తెలిపింది.

అలరిస్తున్న నాట్యాంశాలు

విశాలాంధ్ర-కూచిపూడి : నాట్య ఉత్సవాలలో భాగంగా మూడో రోజు శనివారం కళాకారులు ప్రదర్శించిన పలనాట్యాంశాలు రసజ్ఞులైన ప్రేక్షకులను ఆహ్లాదపరిచాయి. తొలిగా విశ్రాంత అధ్యాపకులు భాగవతుల కుటుంబరావుచే "వివేకానంద పాత్రలో భారతదేశ ఔన్నత్యం.. కూచిపూడి నాట్యం"అంశంపై సమన్వయాత్మక ప్రసంగం చేశారు. కళాకారులను శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం పాలగమండలి సభ్యులు, నాట్యా చార్యులు సత్కరించారు.

పొలాలకు సరిహద్దు రాళ్లు

విశాలాంధ్ర-పెదపారుపూడి : రైతులు తమ పొలాలలో సరిహద్దు ఇబ్బందులు లేకుండా శాశ్వత భూమి హక్కు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి రీ సర్వే చేసిన మండలంలోని 15 గ్రామాలలో 22,475 సర్వే రాళ్లు ఆయా రైతుల పొలాలకు, ప్రభుత్వ భూములకు, గ్రామ సరిహద్దు భూములకు భవిష్యత్ లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వమే అన్ని ఖర్చులతో రైతులకు సరిహద్దు రాళ్లు వేస్తారని తహసీల్దార్ వరుకూటి నాగ భూషణం శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండల సర్వేయర్ పివి. అప్పారావు ఆధ్వర్యంలో మండలంలోని మహేశ్వరపురం, కొర్నిపాడు, సోమవరప్పాడు, చినపారుపూడి, పెదపారుపూడి, గ్రామాలలో ఆ గ్రామ వీఆర్వోలు భగవంతురావు, ప్రసాద్, శ్రీనివాస్, డానియల్, అజయ్ కుమార్, ఆయా గ్రామ సచివాలయ సర్వేయర్లు కీర్తి, సాయి, జయరాం, నాగలక్ష్మి లు దగ్గరుండి ఈ సరిహద్దు రాళ్లు నిర్మించడం జరుగుతుందని ఆయన వివరించారు. రైతులు ఈ విషయమై తమ పొలాలలో సరిహద్దు రాళ్లు నిర్మాణం చేసే సమయంలో రైతులు రెవెన్యూ సిబ్బందికి సహకరించాలని తహసిల్దార్ రైతులకు కోరారు.

వేంకటేశ్వరునికి వెండిహారం సమర్పణ

విశాలాంధ్ర-తిరువూరు: వెంకటేశ్వరస్వామికి భక్తుడు వెండిహారాన్ని సమర్పించారు. కొమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నన్నక లోకేశ్వరరావు, పద్మ దంపతులు 100 గ్రాముల హారాన్ని దేవస్థానం చైర్మన్ ముత్తారావుకు అందజేశారు. ఆలయ పూజారి దేవయానం రాజ పాల్గొన్నారు.

వేగవంతమైన కె2కె డ్రైవ్ తో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నెక్సాన్ ఈవీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అత్యంత విశ్వసనీయ, డ్రివెన్ ఈవీ టాటా నెక్సాన్ ఈవీ ఒక ఈవీ వేగవంతమైన కాశ్మీర్ నుండి కన్యాకుమారి డ్రైవ్‌ను కవర్ చేయడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో విజయవంతంగా ప్రవేశించిందని గర్వంగా ప్రకటించింది. నెక్సాన్ ఈవీ భారతదేశపు నంబర్ వన్ ఎలక్ట్రిక్ వాహనం 4003 కిలోమీటర్ల డ్రైవ్‌ను కేవలం 95 గంటల 46 నిమిషాల్లో పూర్తి చేసింది, బహుళ నగర ప్రయాణాలను అత్యంత సామర్థ్యంతో విజయవంతంగా రుజువు చేసింది. ఇంకా, ఈ నాన్-స్టాప్ డ్రైవ్ భారతీయ రహదారి మార్గాలలో ఉన్న మెరుగైన నిరంతరాయ పబ్లిక్ ఛార్జింగ్ నెట్‌వర్క్ కారణంగా కూడా సాధ్యమైంది.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-కూచిపూడి : స్థానిక రవిప్రకాష్ సిలికాన్ ఆంధ్ర సంజీవని వైద్యాలయం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు, పేస్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 172 మంది విద్యార్థిని విద్యార్థులకు దంత పరీక్షలను వైద్య నిపుణురాలు డాక్టర్ పి శ్వేత నిర్వహించారు. ఆ వైద్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి జొన్నలగడ్డ హనుమకుమార్, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు అన్నే లక్ష్మీకుమారి, సంస్కృతం టీచర్ గుంటూరు వెంకట సత్య ప్రసాద్, పి ఈ టీ దానారావు, ఉపాధ్యాయులు హాస్పిటల్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రేట్ 5, గ్రేడ్ 6 కార్యదర్శులను విలీనం చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణాజిల్లా పంచాయితీ కార్యదర్శుల సంఘం కార్యవర్గ సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. సభాధ్యక్షునిగా జిల్లా కార్యదర్శి సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాసరావు, ముఖ్యఅతిథిగా ఈవోపీఆర్డి వీర్ల సీతారామరాజులు పాల్గొని కార్యదర్శుల సమస్యలపై,, పనీవత్తిడి భారంపై, గ్రేడ్ ఫైవ్ గ్రేడ్ సిక్స్ కార్యదర్శులు విలీనం తదితర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవడానికి కృషి సల్పుకోదామని సూచించారు. ఈ సందర్భంగా ఆయనను, పిఓపిఆర్డి వీర్ల సీతారామరాజులను ఘనంగా సత్కరించారు. గ్రేడ్ వన్ కార్యదర్శులు ఎం ఎన్ఎస్ మూర్తి, ఏడివిఎల్ ప్రసాద్, ఈ భవాని, జై ఝాన్సీ లక్ష్మి, జిఎస్ఎస్ అంజనాదేవి తదితరులతోపాటు పలువురు కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు

డయాగ్నస్టిక్ సెంటర్లను ఆకస్మిక తనిఖీచేసిన జిల్లా వైద్యాధికారి గీతాబాయి

విశాలాంధ్ర-మచిలీపట్నం : లింగ నిర్ధారణ చట్టాన్ని కచ్చితంగా అమలు పరచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జి గీతాబాయి అన్నారు. శనివారం రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా లోని మచిలీపట్నం నందురెండు స్కానింగ్ కేంద్రాలను చందన డయాగ్నస్టిక్ సెంటరు, లక్ష్మీ ఉమెన్స్ హాస్పిటల్‌లోని స్కానింగ్ కేంద్రంను సందర్శించి వారు చేసే విధివిధానాలను నిర్వహించే రికార్డులను పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని మాట్లాడుతూ జిల్లాలో ప్రతి స్కానింగ్ కేంద్ర నిర్వాహకులు తప్పనిసరిగా పిసిపిఎన్డిటి చట్టం పరిధిలో నమోదు చేయాలని కోరారు. ఒకసారి నమోదు చేసిన స్కానింగ్ కేంద్రం పరిధి 5 సంవత్సరములో ఉంటుందని, ప్రతి ఐదేళ్లకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాల్సిందిగా ఆదేశించినారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో స్కానింగ్‌ను గైనకాలజిస్ట్, పీడియాట్రిషన్, రేడియాలజిస్టులతో కాంపిటేషన్ బేస్డ్ ఎంట్రన్స్ ఎగ్జామ్ ఉత్తీర్ణులైన వారు నిర్వహించవలసి ఉంటుంది. ప్రతి స్కానింగ్ కేంద్రంకు సంబంధించిన రిపోర్టులైన ఎఫ్ ఫారాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ప్రస్తుతం రెన్యువల్ మరియు నూతన రిజిస్ట్రేషన్ ఆన్లైన్ ద్వారా మాత్రమే చేయవలసి ఉన్నది స్కానింగ్ కేంద్ర నిర్వాహకులు పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని అధిగమించిన ఎడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. వైద్యాధికారులు చట్టం యొక్క పరిధిని మొదటిసారి అతిక్రమించిన ఎడల 3 సంవత్సరాలు జైలుశిక్ష, రూ. 50 వేలు జరిమానా, ఐదేళ్ల కాల పరిమితి వారి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపును రద్దు చేస్తారని అన్నారు. అదేవిధంగా ఇదే తప్పును కొనసాగించిన గాని లేదా మరలా చేసిన ఎడల ఐదు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు లక్ష రూపాయలు జరిమానా మరియు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి వారి యొక్క శాశ్వత సభ్యత్వాన్ని తొలగించటం జరుగుతుంది అదేవిధంగా ఈ లింగ నిర్ధారణ పరీక్షలకు సంబంధించి చట్టాన్ని అధిగమించిన వారికి, ప్రోత్సహించిన వారికి కూడా మొదటి తప్పుకు మూడు సంవత్సరములు జైలు శిక్ష, 50వేల రూపాయలు జరిమానా మరియు ఇదే తప్పు పునరావృత్తం చేసిన ఎడల ఐదు సంవత్సరముల జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధించటం జరుగుతుంది ముఖ్యంగా స్కానింగ్ కేంద్రాల వారు నిర్వాహకులు తప్పనిసరిగా ఫామ్ ఎఫ్ రిపోర్టును ఆన్లైన్లో నమోదు చేయవలెను. ఈ చట్టానికి సంబంధించిన సమాచారాన్ని స్కానింగ్ రూమ్ నందు బయట మరియు వైద్యశాల రిసెప్షన్ నందు తప్పనిసరిగా ప్రదర్శన చేయవలెను. దీనితోపాటు ధరల పట్టికను చట్టానికి సంబంధించిన సమాచార పుస్తకమును తప్పనిసరిగా వారి వద్ద ఉంచుకోనవలెను.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గన్నవరం : గూడవల్లి సచివాలయం-1లో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వారిచే శనివారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కీళ్ళవాతం, గ్యాస్ ట్రబుల్, దగ్గు, జలుబు, చర్మవ్యాధులు, మొదలైన వ్యాధులకు రోగులను పరీక్షించి సుమారు 42 మందికి తగిన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.సునీత. సిబ్బంది పి.కోటేశ్వరరావు, డి.ప్రదీప్, యోగ టీచర్లు స్వాతి, జగదీశ్, సర్పంచ్ సముద్రవేణి ఎంఎల్ హెచ్ పి శేషుకుమారి, ఏఎన్ఎం కె సుజాత, అంగన్వాడి టీచర్ పద్మ, ఈఓ మస్తాన్‌రావు, ఎంపీటీసీ ప్రసాదరెడ్డి, వైసీపీ నాయకులు కొలుసు వేణుగోపాల్ పాల్గొన్నారు.

జాతీయ భద్రతావారోత్సవాలు

విశాలాంధ్ర-హనుమాన్‌జంక్షన్ : మోహన్ స్పిన్ టెక్స్‌లో శనివారం జాతీయభద్రతావారాత్సోవాలను ఘనంగా నిర్వహించారు. ఎంప్లాయిస్ సమక్షంలో సీనియర్ జనరల్ మేనేజరు నాగమల్లేశ్వరరావు చేతుల మీదుగా భద్రతా అవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమంలో వట్టిగుడిపాడు సర్పంచ్ యలవర్తి ప్రకాశ్,రామకృణ వెంకట సునీల్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజరు రావూరి తాండవకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితునికి పింఛన్

విశాలాంధ్ర-కూచిపూడి: రాష్ట్రప్రభుత్వం కిడ్నీ బాధితులను ఆదుకునే కార్యక్రమంలో భాగంగా?.10 వేలను పింఛన్ పంపిణీ చేసి ఆదుకున్న సంఘటన భవ మండలంలోని మంత్రి పాలెం గ్రామంలో సంభవించింది. ఆ గ్రామంలోని డయాలసిస్ రోగి కోట వెంకటేశ్వరరావుకు ఈ నెల నుంచి పింఛన్ మంజూరు అయింది. దానిని సచివాలయ కన్వీనర్ కొల్లూరి సంజయ్, వాలంటరీ జోగి సురేష్ అందజేశారు. కాగా ఈ మండలంలో ఇప్పటివరకు 9 మందికి అందిస్తున్న ఈ పెన్షన్ ఈ నెల నుంచి కిడ్నీ పెన్షన్ దారులు పదిమంది అవుతారని ఎండిఓ జి సుధా ప్రవీణ్ వెల్లడించారు.

విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చదువులో పోటీపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పామర్రు శాసనసభ్యులు అనిల్ కుమార్ సూచించారు. మొవ్వలోని శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 77 వ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొని పిల్లలకు పలు సూచనలు ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు కార్పొరేటర్ స్థాయిలోనే పాఠశాలలో చదువుకునే రీతిలో నాడు నేడు ద్వారా లక్షలాది రూపాయలను వెచ్చించి ఎంతో ఆధునికరణ గారు తీర్చిదిద్దుతున్నారని, విద్యార్థులకు విద్యా దీవెన, అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద తదితర పథకాల ద్వారా చేయూతనిస్తున్నారని సూచించారు అదేవిధంగా ఆంగ్ల మాధ్యమం కూడా పాఠశాలల్లో ప్రవేశపెట్టి ఎలిమెంటరీ సెక్షన్ నుంచే తెలుగుతోపాటు ఇంగ్లీష్ కూడా నేర్పించడానికి తగు చర్యలు చేపట్టిన ఘనత ఆయనకే దక్కింది అన్నారు. ఈ సందర్భంగా చదువులో, ఆటలలోవిజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ వెంకట శ్రీధర్ స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, విశ్రాంత ప్రధానో పాధ్యాయురాలు మండవ నీలవేణి, పేరెంట్స్ మానటరింగ్ కమిటీ చైర్మన్ వేమూరి అమ్మణి, సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, ఎంపీటీసీ దగాని బాపూజీ, వైస్ ఎంపీపీ కందుల కోటేశ్వరరావు లతోపాటు పలువురు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-గన్నవరం : మత్తు నీ గమ్యం కాదని, మాదకద్రవ్యాలు తీసుకోవడం నిప్పుతో చెలగాటం ఆడటం వంటిదని, మత్తు పదార్థాల వ్యసనం అనేది చాలా ప్రమాదం అని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ కె ప్రియాంక అన్నారు. నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో గన్నవరం మండలంలోని వీరపనేని గూడెంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినీలకు మత్తు పదార్థాలతో కలిగే దుష్పరిణామాలను స్క్రీన్, ప్రొజెక్టర్ ద్వారా అవగాహనా కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ కె ప్రియాంక మాట్లాడుతూ మనిషికి మనిషికి వ్యత్యాసం ఉంటుందని, మత్తు పదార్థాలు త్వరగా వ్యసనానికి కారణమవుతాయని, మత్తు పదార్థాల వినియోగం రోజు రోజుకు మారుతుందని, రోజులు గడిచేకొద్దీ రోజు రోజుకు అధిక మోతాదులో మాదక ద్రవ్యాలు ఎక్కువ మోతాదులను తీసుకుంటారని అన్నారు. మత్తుకు బానిసలైన వారిని కూడా డీ-ఎడిక్షన్ చికిత్సతో సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చని ఈ చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు నూజివీడులో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసిందని ఈ సమస్యలతో ఉన్నవిద్యార్థులకు మరియు యువతకు విజయవాడ పెజ్జోనిపేటలోని "నీతోడు మానసిక వికాస కేంద్రాన్ని" ఉచితంగా సంప్రదించవచ్చని తెలిపారు. హెచ్ఎం ఎం సౌజన్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, మనం నిత్యజీవితంలో చాలా మంది విద్యార్థులు మరియు యువత మాదక ద్రవ్యాలకు బానిసలై పోతున్నారని, ఇలాంటి వారిని గుర్తించి వారిని నవజీవన్ బాల భవన్ వారు ఏర్పాటు చేసిన బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ కు పంపించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాలభవన్ జోనల్ కోఆర్డినేటర్ డి శ్రీవల్లి, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు టి రత్న భారతి, మహిళా సంరక్షణ కార్యదర్శి ఎం డి బబిత, విద్యార్థినీలు పాల్గొన్నారు.

16 నుంచి ప్రత్యేక హోదా కార్యాచరణ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని అంశాలను అమలు చేస్తేనే రాష్టాభివృద్ధి చెందుతుందని ముఖ్యంగా ప్రత్యేక హోదా వస్తేనే పరిశ్రమలు వచ్చి ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అందుకోసం తాము ఒక అఖిల పక్షంగా ఏర్పడి విభజన హామీలను అమలు చేయాలని కోరుతూ అందోళనలకు శ్రీకారం చూడుతున్నామని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు ఫణిరాజ్ తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ,ఆల్ఇండియా జైహింద్ పార్టీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా అంటే ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నరహోరశెట్టి నరసింహరావు, మెండె జ్యోతి, ఆదినారాయణ, చింతా రాజశేఖర్, యర్రి రాజశ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

అందరూ రాజ్యాంగానికి లోబడి ఉండాలి



విశాలాంధ్ర-విజయవాడ : చట్టాలనికి ఎవరూ అతీతులు కాదని అందరూ మన ఐపీసీకి, రాజ్యాంగానికి లోబడి ఉండాలని నాల్గవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి పి.రాజారాం సూచించారు. ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మనుషుల ఆలోచనలు మారటం వలన నిర్భయ, దిశా లాంటి చట్టాలు కాలానుగుణంగా వస్తున్నాయని తెలిపారు. ప్రతీవ్యక్తి కొన్ని పరిమితులకు లోబడి సుఖంగా జీవించాలని కోరారు. కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.కామేశ్వరి ప్రారంభ ఉపన్యాసం చేస్తూ విద్యార్థులు నిత్య జీవితంలో జరిగే వివిధ రకాల సమస్యల పట్ల కనీస న్యాయ, చట్టానికి సంబంధించిన అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ప్యానల్ అడ్వకేట్ పి.రాము మాట్లాడుతూ మండల న్యాయ సేవా అధికార సంస్థ కార్యక్రమాలను వివరించారు. వివిధ రకాలైన నేరాల గురించి ప్రస్తావిస్తూ బయట తిరిగేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ వాలంటీర్ సాల్మన్ జయ కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు జి.నాగార్జున, కె.రమేష్, రసాయన శాస్త్ర అధ్యాపకులు ఎం.మాల్యాద్రి, పీఆర్జీ నల్లపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు అమోదించటం,బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును అమోదించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళారావు యాదవ్ డిమాండ్ చేశారు.నగర మహిళా అధ్యక్షురాలు బత్తుల గీత ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ బీసీలు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని వారి అభివృద్ధి సంక్షేమం కోసం ఎంతవరకైనా వెళ్లి పోరాటాలు చేస్తామన్నారు.బీసీలకు చట్ట సభల్లో స్థానిక సంస్థలలో అసెంబ్లీ, పార్లమెంట్, లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా మహిళా విభాగం నూతన కార్యవర్గం నగర మహిళా అధ్యక్షురాలుగా బత్తుల గీత, వైస్ ప్రెసిడెంట్‌గా తిరగబత్తిన కరిష్మా, సెక్రటరీగా మూడమాల ఆదిలక్ష్మీ, పండి గీతారాణి,ఉన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కనిశెట్టి లక్ష్మణరావు,ఆవుల నరసింహారావు, కే.వి.వి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

మేరిస్టెల్లా కళాశాలతో తక్షశిల ఐఏఎస్ పరస్పర అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్: సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ ప్రిపరేషన్ లో అపార అనుభవం కలిగిన కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ అయిన తక్షశిల ఐఏఎస్ అకాడమీ, విజయవాడలోని మేరిస్ స్టెల్లా కాలేజీతో కీలక పరస్పర అవగాహన ఒప్పందం (ఎం ఓ యూ)పై సంతకం చేసినట్లు తక్షశిల ఐఏఎస్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ బీఎస్ఎన్ దుర్గా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా స్టెల్లా కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ "మేరీస్ స్టెల్లా కళాశాలతో ఈ ఎంఓయూ చేసుకోవడానికి ముందుకురావడం చాలా ఆనందంగా ఉందన్నారు. బాలికలకు అపారమైన సామర్థ్యం, ప్రతిభ ఉందని, వారు అనుకున్న లక్ష్యాలను సాధించే దిశలో మేము తీసుకువస్తున్న ఈ ఇంటిగ్రేటెడ్ ఐఏఎస్ ప్రోగ్రామ్ విద్యార్థులకు విద్యావిషయక జ్ఞానంతో పాటు ఆచరణాత్మక నైపుణ్యాలలో బలమైన పునాదిని అందిస్తుందన్నారు. మారిస్ స్టెల్లా కాలేజీ ప్రిన్సిపల్ జెసింతా క్వాడ్రస్ మాట్లాడుతూఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు తక్షశిల ఐఏఎస్ అకాడమీతో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. సివిల్ సర్వెంట్లు కావాలనే వారి కలలను సాకార చేయడంలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి : కలెక్టర్ ఢిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : స్థానిక మొగల్రాజపురం మధు గార్డెన్స్ లో జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా ఉత్సవ్ కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీ రావు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మార్చినెలలో క్రమం తప్పక మహిళా ఉత్సవ్ నిర్వహించడం అభినందనీయమన్నారు. జన శిక్షణ సంస్థాన్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు చెందిన మహిళలకు పరిశ్రమల స్థాపనకు శిక్షణ ఇచ్చి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఎ.పూర్ణ , మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమాదేవి, నగరపాలక సంస్థ అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శకుంతల, వాసవ్య మహిళా మండలి కార్యదర్శి జి రష్మీ, పాల్గొన్నారు.

భారత పురుషుల జట్టుకు కె.వెంకటాద్రి

విశాలాంధ్ర-విజయవాడ (ఎడ్యుకేషన్) : భారత ఆర్చరీ జట్టుకు పివి.సిద్ధార్థ కళాశాల విద్యార్థి కె.వెంకటాద్రి ఎంపికకైనట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. సోనిపట్‌లో ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు జరిగిన భారత జట్టు సెలక్షన్ ట్రయల్స్‌క్ష విశేష ప్రతిభ కనబరచడం ద్వారా భారతజట్టుకు ఎంపికయ్యాడన్నారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో అభినందన కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ వేమూరి బాబురావు, ఆచార్య డీన్ రాజేష్ సి జంపాల, కళాశాల ఫిజికల్ డైరక్టర్ ఎ.చినబాబు అభినంధించారు.

కనకదుర్గమ్మ ఆలయాభివృద్ధికి కృషిచేయండి

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : దుర్గగుడి పాలకమండలి సభ్యులుగా ఎంపికైన చింతా సింహాచలం, కె.సత్తయ్యలను కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తిప్పరపల్లి జె.పూర్ణమ్మ శనివారం ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ఘనంగా సత్కరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పరపల్లి ఆనందరావు, పలువురు వైసీపి నాయకులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ కోస్తాజిల్లాల రీజనల్ వర్క్ షాప్ జయప్రదం చేయండి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవిందరాజులు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: మార్చి 8వ తేదీన విజయవాడలో జరుగనున్న అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) కోస్తాంధ్ర జిల్లాల వర్క్‌షాప్‌ని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవిందరాజులు కోరారు. స్థానిక డిపో ఎదుట ఉన్న పిల్లలమర్రి వెంకటేశ్వరరావు భవన్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ యువతలో ప్రగతిశీల అభ్యుదయ భావాలు, దేశభక్తి, లౌకిక ప్రజాస్వామ్యక ఆలోచనలను, నైతిక విలువలను, సమానవ త్వాన్ని, నెలకొల్పుదానికి ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సర్దార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు వంటి అమరవీరుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఏఐవైఎఫ్ 1959 మే 3న ఏర్పడిందని, 64 సంవత్సరాలుగా యువజన హక్కులు సాధన కోసం అలుపెరగని పోరాటాలు చేస్తూ సమరశీల యువజన ఉద్యమాల వేదికగా ముందుకు సాగుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలనీ పోరాడుతుందని అన్నారు. మార్చి 8న విజయవాడలో జరగనున్న కోస్తాంధ్ర జిల్లాల రీజనల్ వర్క్‌షాప్‌లో స్థానిక సమస్యలు కోస్తాంధ్ర జిల్లాల అభివృద్ధికి చేయాల్సిన ఉద్యమ కార్యక్రమాలపై చర్చిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జగ్గయ్యపేట నియోజకవర్గ నాయకులు భాను పాల్గొన్నారు.

అటు సంబరాలు...ఇటు అవస్థలు !

ఒకే మండలంలోని రెండు గురుకులాలు

విద్యాలయాల సదుపాయాల్లో భిన్నమైన విధానాలు

అధ్వానంగా డ్రైనేజీ వ్యవస్థ.. ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

ఒకే మండలంలో బాలురు, బాలికలకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసింది. ఈ రెండింటిలో సమగ్ర సదుపాయాలతో విద్యావసతి సదుపాయాలు కల్పించాల్సి ఉండగా, ఒకచోట ఒకలా, మరోచోట మరోలా కొనసాగుతున్నాయి. ఉన్నతాధికారులు సైతం సదుపాయాలు ఉన్న పాఠశాలలో విద్యార్థులతో కలసి సంబరాలు చేసుకుంటుండగా, సదుపాయాల కొరత ఎదుర్కొంటున్న విద్యాలయాన్ని కనీసం పట్టించుకున్న దాఖలా ఉండటంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: గిరిజన సంక్షేమశాఖ బాలుర విద్యాభివృద్ధి నిమిత్తం విస్సన్నపేటలో ఒక గురుకుల పాఠశాలను నిర్వహిస్తోంది. ఇదే మండలంలో బాలికల విద్యాభివృద్ధి కోసం కొండపర్వలో



అరకొర వసతులకు ఆస్కారం లేని విస్సన్నపేట పాఠశాల

కొండపర్వ పాఠశాలలో విద్యార్థినులతో కలసి నృత్యం చేస్తున్న అధికారులు

మరో పాఠశాలను నడుపుతోంది. ఆయా విద్యాలయాల్లో సదుపాయాల కల్పనలో పూర్తి భిన్నమైన విధానాలు అవలంభిస్తుండటంతో విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాలికల పాఠశాలకు ఇంకా ఏం అవసరాలు ఉన్నాయి, ఉన్న అవసరాలు అందుతున్నాయా లేదా అంటూ జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి ఎం.రుక్మాంగదయ్య, రాష్ట్ర ఆహారకమిటీ సభ్యుడు లక్ష్మీరెడ్డి శుక్రవారం రాత్రి పరిశీలన చేశారు. సదుపాయాల కల్పనపై వారు సంతృప్తి వ్యక్తం చేయటంతోపాటు విద్యార్థినులతో కలసి నృత్యం చేస్తూ ఆహ్లాదం పంచారు. అసౌకర్యాలకు నిలయంగా ఉన్న విస్సన్నపేట పాఠశాలను కనీసం సందర్శించలేదు. చాలినన్ని గదులు లేకపోవటంతో ఒకే గదిని పగలు తరగతులకు, రాత్రి వసతికి వినియోగిస్తున్నారు. మరుగుదొడ్లు నిండిపోవటంతో మరుగు సదుపాయానికి తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఆటస్థలం లేదు, మెనూ అమలులో ప్రణాళిక పాటించటంలేదని ఆరోపణలు వస్తున్నాయి. నిర్వహణానిధులు సైతం చాలీచాలని దుస్థితిని విద్యాలయానికి కల్పించారు. వీటి గురించి కనీసం పట్టించుకోని అధికారులు కొద్దిదూరంలో ఉన్న మరో బడిని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేస్తూ వెళ్లిపోవటం పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ విషయమై విస్సన్నపేట బాలుర పాఠశాల ప్రిన్సిపల్ జి.జాన్సన్ దేవరాజ్‌ను విచారించగా, నిధుల వెసులుబాటు లేనందున కొంత అసౌకర్యం నెలకొన్న మాట వాస్తవమేనన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

సొరంగ మార్గానికి రక్షణ కల్పించండి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) : స్థానిక సొరంగ మార్గానికి రక్షణ కల్పించాలని ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బెవర శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో 48వ డివిజన్ సొరంగం వద్ద నిరసన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సొరంగంలో పాదచారులకు, వాహనదారులకు ప్రాణాలకు ప్రమాదంగా వుందన్నారు. సొరంగం నడిమధ్యలో పైనుంచి నీటిఊట రోడ్డు మీద పడటంతో వాహనదారులు జారి పోయి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా గతంలో జరిగాయని గుర్తుచేశారు. సొరంగం కొండ పైన విపరీతంగా చెట్లు పెరిగి, ఆ బరువుతో పెద్ద పెద్ద బండ రాళ్ళు పడుతువుండటం వలన ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రజలకు ప్రాణ రక్షణ కల్పించాలని కోరుతూ గతంలో మాజీ కార్పొరేటర్ డి వి రమణబాబుతో కలసి పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావుకు డివిజన్ గడపగడపకి మనప్రభుత్వం కార్యక్రమంలో వినతి పత్రాలు ఇచ్చినా రక్షణ చర్యలు చేపట్టలేదన్నారు. అతి సమీపంలో వున్న స్థానిక కార్పొరేటరు కూడా ఈ సమస్యను పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఈ ప్రాంతాన్ని మేయర్ వెంటనే పరిశీలించాలని, అలాగే సొరంగం లోపల లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసిన షో లైట్లు బాగుచేపించాలని కోరారు. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నగర ఆఫీస్ బ్యారర్స్ లంకె సాయి, గుంజా క్రాంతి, 48వ డివిజన్ కార్యదర్శి కుందిరి ప్రసాద్, అధ్యక్షులు కె రామినాయుడు, ఆటో వర్కర్ యూనియన్ కార్యదర్శి గూడేల జనార్ధన్, కొల్లిపాక శేషుబాబు, ఐ. ఆంజనేయులు, గర్రె పాలపల్లి, పోతిన బాలకృష్ణ, ఎస్.కె అబీద, ఆర్ హేమంతు ఎస్ సత్యనారా యణ, తొత్తడి దేవా, పి నారాయణ, నాగరాజు, దుర్గాసి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

గణితంపై పరిశోధనకు కనకదుర్గకు పీహెచ్‌డీ

విశాలాంధ్ర-విజయవాడ : మాధ్యమిక స్కూల్ విద్యార్థులలో గణిత భావనలపై అభిరుచి, వైఖరి, సాధన అను అంశంపై చేసిన పరిశోధనకుగాను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆకెళ్ళ సూర్య కనకదుర్గకు పీహెచ్‌డీ ప్రధానం చేసింది. ఆమెకు భీమవరం డీఏఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న జెట్టి షకీలా మార్గ దర్శకురాలిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా శనివారం కనకదుర్గను పలువురు అభినందించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో విజయవాడ ఫ్యూచర్ పాత్ స్కూల్ ప్రిన్సిపాల్ మామిడి శ్రీనివాసరావు, ఏజే కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డిఎస్ఎన్.శాస్త్రి, ఎస్ఆర్ఎస్‌వీ బీఈడీ కాలేజీ ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాసమూర్తి, భౌతిక శాస్త్రత అధ్యాపకులు పి.స్వరూప, కేబీఎన్ కళాశాల తెలుగు విభాగాధిపతి కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో జగనన్న గోరుముద్ద పథకం, అంగన్వాడీ, రేషన్ పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టి మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఫుడ్ కమిషనర్ సభ్యులు ఈ.లక్ష్మీరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. విజయవాడ న్యూ రాజరాజేశ్వరిపేటలోని జగనన్న గోరుముద్ద పథకం, అంగన్వాడీ, రేషన్ పంపిణీపై అమలును లక్ష్మిరెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 5లక్షల 63వేలపైగా తెల్ల రేషన్ కార్డులు, 23వేలు మంది అంత్యోదయ రేషన్ కార్డు దారులకు బియ్యం పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎనీమియాతో బాధపడే చిన్నారులు, మహిళలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి రక్తహీనత లోపం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి 36 వారాలు పాటు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు ద్వారా అందించే అటుకులు, రాగి పిండి, జొన్నపిండి, బెల్లం, వేరుశనగ చిక్కీ, ఎండు కర్జూరం వంటివి గర్భిణీ స్త్రీలు తప్పక ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహణ పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కోమలి పద్మ, మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ జీ.ఉమాదేవి, సీడీపీవో టీ.నాగమణి, సూపర్ వైజర్ ప్రశాంతి, తూనికలు కొలతల శాఖాధికారి శ్రీకాంత్, సహాయ సరఫరా అధికారులు కే.శ్రీలక్ష్మీ, సీహెచ్.ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.

తిరుపతమ్మ 95 రోజుల ఆదాయం రూ.1,12,92,200

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో భక్తులచే సమర్పించిన 95 రోజుల హుండీల ఆదాయం ఒక కోటి 12 లక్షల 92 వేల 200 రూపాయలు వచ్చినట్లు ఆలయ చైర్మన్ ఇంజం. కేశవరావు, ఈఓ జివి డిఎస్. లీలా కుమార్ తెలిపారు. అలాగే విదేశీ నగదు 248 డాలర్లు, బంగారం 87 గ్రాములు, వెండి 900 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయ నందిగామ డివిజన్ తనిఖీదారు కె వి. అనురాధ పర్యవేక్షణ నిర్వహించారు.

మండల సమైక్య ఆధ్వర్యంలో పెరటి కోళ్ల పంపిణీ

విశాలాంధ్ర-వత్సవాయి : స్థానిక మండల సమైక్య కార్యాలయంలో అధ్యక్షురాలు గంగి పోగు శిరీష ఆధ్వర్యంలో శనివారం పెరటి కోళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ మన ఇళ్ల మధ్యలో జనవాసంలో పెరిగే పెరటి కోళ్లతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. లబ్ది దారులకు పెరటి కోళ్లకి కావాల్సిన దాణా, మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బుక్యా సీతమ్మ బుఖ్యా రాజానాయక్, మండల పార్టీ అధ్యక్షులు గాదెల రామారావు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపర సంఘం అధ్యక్షులు రంగిసెట్టి ముత్తయ్య, జెడ్పీటీసీ ఏసుపోగు దేవమని, ఎసిపోగు శ్రీను, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగిపోగు రమేష్, ఏపీఎం, సిసి, వెలుగు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో...

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం డ్వాక్రా సంఘాలకు పెరటి కోళ్ళను జడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళల యొక్క సాధికారత, జీవనోపాధిని మెరుగుపరచుటకు మరియు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు పెరటి కోళ్ళ పెంపకం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ చాట్ల రాబర్టు, రెడ్డిగూడెం ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వర ప్రసాద్‌రెడ్డి, సినియర్ నాయకలు పాటిబండ్ల సత్యం, సచివాలయం కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాసరెడ్డి, రామినేని వీరస్వామినాయుడు, ఎంపీడీఓ శంకరరావు, వెలుగు ఏపీఎం శ్రీనివాస్, మండల సమాఖ్య ప్రతినిధులు, వైఎస్ఆర్ క్రాంతి పథ సిబ్బంది, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో క్రమశిక్షణ : ఏసీపీ

విశాలాంధ్ర-నందిగామ: క్రీడల ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ అలవడుతుందని నందిగామ ఏసీపీ జి.నాగేశ్వర్ రెడ్డి అన్నారు.శనివారం ఉదయం నందిగామ రైతు పేట డౌన్ లోని గౌతమ హై స్కూల్ మైదానంలో ఇంట్రా స్కూల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ సి పి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడల పట్ల ఆసక్తి ఎక్కువ ఉంటుందని, కానీ ప్రస్తుత తరుణంలో విద్యావ్యవస్థలో చదువుకు ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇస్తూ క్రీడలకు తక్కువ ప్రాధాన్యతనిస్తున్నారని కానీ నందిగామలోని శ్రీ గౌతమ హై స్కూల్ యాజమాన్యం మాత్రం విద్యార్థుల యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి మానసిక, శారీరక పెరుగుదలకు క్రీడలను నిర్వహించడం సంతోషదాయకంగా ఉందని పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరికొండ అఖిల్, డైరెక్టర్ సరికొండ రవీంద్ర రాజు,పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ , సీనియర్ ఉపాధ్యాయులు మోహన్ రావు, శ్రీవాణి, కరిముల్లా తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో రికార్డు పరిశీలించిన ఆర్డిఓ రవీంద్ర

విశాలాంధ్ర-నందిగామ: ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నందిగామ పట్నం లోపల అంగనవాడి కేంద్రాలను శనివారం ఆర్డిఓ రవీంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు.పిల్లల హాజరు శాతం, పిల్లలకు అందజేస్తున్న భోజనం పనితీరు, పలు పథకాల కు సంబంధించిన రికార్డులను ఆర్డీవో పరిశీలించారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను పిల్లలకు, బాలింతలు , గర్భిణీలకు సక్రమంగా అందేలా చూడాలని సూచించారు, అంగన్వాడీల పనితీరుపై ఆర్డిఓ సంతృప్తిని వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కరుణ అంగనవాడి టీచర్లు పాల్గొన్నారు.

పెండ్యాల ఎంపీపీ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కంచికచర్ల: పెండ్యాలలో మండల పరిషత్ పాఠశాలను మండల అధ్యక్షులు షేక్ మాలక్ బషీర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కూల్ లో విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. స్కూల్ ఆవరణలో కలయ తిరుగుతూ విద్యార్థుల కు అందించే సౌకర్యాల ను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెండ్యాల గ్రామంలోని యాదవ బజార్ లో రహదారి సమస్యలు ఎంపీపీ బషీర్ దృష్టికి గ్రామస్తులు తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఆయన మండల ప్రజాప్రషత్తు నిధులతో త్వరలో రోడ్డు మరమ్మత్తులు చేపడతామని తెలిపారు.

జగనన్న ఇళ్ళ నిర్మాణాలపై సమీక్ష



విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న లేఅవుట్లలో ఇళ్ళ నిర్మాణాల పురోగతి పై ఇబ్రహీంపట్నం కొండపల్లి లో గల 10 సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో శనివారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జగనన్న ఇళ్ళ లబ్ధిదారులు అందరూ నిర్మాణం చేపట్టేలా చూడాలని, మొదటి రెండు దశలు నిర్మాణం పూర్తి చేసుకున్న గృహాలను ఉగాది పండుగ రోజు లోపు పూర్తయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసిం డీ.ఈ.గారు ఏ.ఇ పాల్గొన్నారు.

పుట్టిన రోజు...గంజాయి పార్టీ

1కేజీ గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పుట్టిన రోజు వేడుకల్లో గంజాయి పార్టీ ఇబ్రహీపట్నం పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో కలకలం రేపింది. శనివారం ఈఘటన కొండపల్లి శాంతినగర్‌లో చోటుచేసుకుంది. స్థానికులు సమాచారం మేరకు ఇబ్రహీపట్నం పోలీసులు గంజాయి పార్టీపై దాడులు చేశారు. 12 మంది యువకులు, ఒక వివాహితతో పాటు ఇద్దరు యువతులను అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు గణదల సమీపంలోని ప్రైవేట్ కళాశాలకు చెందిన యువతి, విజయవాడ కొత్తపేట ప్రైవేట్ కళాశాలకు చెందిన యువతి ఉన్నట్లు సమాచారం. వారి వద్ద నుండి 1కేజీ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కొండపల్లికి చెందిన నితీష్‌కుమార్(18) ఈనెల 3వ తేదీన శాంతినగర్‌లో తన స్నేహితుడి కుందేటి కిషోర్(24) ఇంటి వద్ద పుట్టినరోజు వేడుకల్లో గంజాయి పార్టీ ఏర్పాటు చేశాడు. ఈ పార్టీలో కొండపల్లి, విజయవాడకు చెందిన యువకులు వచ్చారు. గుంటూరు చెందిన ఫోటో షూట్ చేసే వ్యక్తి, కొత్తూరు తాడేపల్లికి చెందిన మరో యువకుడి ద్వారా వీరికి పరిచయం ఏర్పడిందని తెలిసింది. అంతేకాకుండా కొంత మందికి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయాలు ఏర్పడాయని సమాచారం. అయితే స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు దాడులు చేశారు. వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

అర్ధరాత్రి పుట్టిన రోజు వేడుకల్లో తనిఖీలు చేశాం : ఏసీపీ హనుమంతరావు

కొండపల్లి శాంతినగర్‌లో నితీష్‌కుమార్ పుట్టిన రోజు వేడుకల్లో ఎక్కువ మంది యువకుల ఉన్నారని సమాచారంతో తనిఖీలు నిర్వహించామని విజయవాడ పశ్చిమ ఏసీపీ డాక్టర్ హనుమంతరావు అన్నారు. పోలీసులను చూడగానే విజయవాడకు చెందిన కిషోర్ పరారైయ్యాడని తెలిపారు. 12 మంది యువకులు, ముగ్గురు యువతులను అదుపులోకి తీసుకుని సుమారు 1 కేజీ గంజాయి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ గంజాయి పరారైన విజయవాడ చెందిన కిషోర్‌ది అని విచారణలో తెలిందన్నారు. ముగ్గురు యువతులు వంట చేసేందుకు వచ్చారని, వారికి ఈ పార్టీకి సంబంధం లేదన్నారు. పరారైన వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నామన్నారు.

అదుపు తప్పిన శరీర బరువుతో ప్రాణాపాయం

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : అదుపు తప్పిన శరీర బరువుతో ప్రాణాపాయమని కామినేని హాస్పిటల్స్ సీనియర్ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్. సందీప్ రెడ్డి అన్నారు. వరల్డ్ ఒబేసిటీ డే సందర్భంగా కామినేని హాస్పిటల్స్ సీనియర్ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్. సందీప్ రెడ్డి మాట్లాడుతూ "మనదేశంతో సహా పపంచమంతటా ప్రస్తుతం ప్రాణనష్టం జరగకుండా నివారించగల అవకాశం ఉన్న తీవ్రమైన ఆరోగ్యసమస్యగా ఊబకాయం గుర్తింపు పొందిందన్నారు. ఏటా 30 నుంచి 40 లక్షల మంది దీని కారణంగా మరణిస్తున్నారన్నారు. ఈ ప్రయత్నాలు ఫలితం ఇవ్వని, ఊబకాయం కొనసాగుతూనే ఉన్న పక్షంలో బరువు తగ్గించే శస్త్ర చికిత్సల ద్వార పరిష్కారం పొందవచ్చని వివరించారు.

శాస్త్ర పరిజ్ఞానంలో నూతన ఆవిష్కరణలు : కలెక్టర్ ఢిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో నూతన ఆవిష్కరణలకు నాంది పలికేలా విద్యార్థులలో ఆలోచన పెరగాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. స్థానిక లయోలా కళాశాలలో స్టెప్ సంస్థ ఆధర్వంలో మూడు రోజులుగా నిర్వహిన్న సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడుతాయన్నారు. సమాజ అభివృద్ధి అనేది ఏదో ఒక ఆలోచన నుంచి ఉద్భవిస్తుందని, విద్యార్థులు సృజనాత్మకతమైన ఆలోచనలతో సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను రూపొందించాలన్నారు. ఎమ్మెల్సీ కేఎస్.లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ సృజనాత్మకత నైపుణ్యం శాస్త్రీయ దృక్పదంతో శాస్త్ర సాంకేతిక వైద్య రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రముఖ శాస్త్రవేత్తలు ఎటువంటి టెక్నాలజీ అందుబాటులో లేని రోజుల్లో కొత్త కొత్త ఆలోచనలతో రీసెర్చ్ చేసిన ఫలితాల ద్వారా ప్రపంచంలోనే దేశ ప్రతిష్టతను అగ్రభాగాన నిలిపారన్నారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సంస్థ అధ్యక్షురాలు జీ.జ్యోత్స్న, కార్యదర్శి జీ.వాణి, లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వైటీ.ప్రభు, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.భాగ్యలక్ష్మి, పలు కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువతను ప్రోత్సహిస్తేనే దేశం అభివృద్ధి: ఎంపీ కేశినేని శ్రీనివాస్

విశాలాంధ్ర-విజయవాడ : యువతను ప్రోత్సహిస్తే అద్భుతాలు చేస్తారని తద్వారా దేశం అభివృద్ధి చెదుతుందని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశనేని శ్రీనివాస్ (నాని) అన్నారు. విజయవాడ సిద్ధార్థ మహిళా కళాశాలలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ -ఇండియా-2047 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు. 700సంవత్సరాల క్రితం అంతర్జాతీయ వర్తకంలో నాలుగో వంతు భారతదేశానిదే అన్నారు. బ్రిటిష్ వారు వ్యాపారం పేరుతో దేశంలోకి వచ్చిన తర్వాత మనలో బలహీనతను కనిపెట్టి దేశాన్ని దోచుకున్నారని చెప్పారు. కేవలం లాయర్లతోనే జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటం గోపాలకృష్ణ గోఖలే ఆహ్వానంతో స్వతంత్ర ఉద్యమంలోకి వచ్చిన గాంధీజీ నాయకత్వం వహించడంతో దేశ యువత మొత్తం స్వాతంత్ర్య పోరాటంలోకి వచ్చారని తెలిపారు. 1930 జనవరి26ని పూర్ణ స్వరాజ్ గా ప్రకటించుకున్నారని పేర్కొన్నారు. అదే రోజు స్వాతంత్ర్య వచ్చిన తరువాత 1950జనవరి26ని గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటున్నాం అన్నారు. ఒకప్పుడు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ లో చివరిలో ఉన్న భారత్ నేడు ప్రపంచానికి దారిచూపే పరిస్థితి కి వచ్చిందన్నారు. అందుకు ఎటువంటి సహాయం చేయాలన్నా తాను సిద్ధంగా ఉన్నానని విద్యార్థినులకు హామీ ఇచ్చారు.

మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
O.S.No.682/2018

Between:
C.రత్నరాణి మరియు వగైరాలు ...వాదులు
మరియు
కోట నాగకుమార్ (died) మరియు వగైరాలు ...ప్రతివాదులు

To
R2: కోట కార్తిక్, S/o. (లేటు) నాగ కుమార్, లెక్చరర్, C/o. ది ప్రిన్సిపల్, కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ కాలేజి, విజయవాడ.
R3: కోట శ్వేత, D/o. (లేటు) నాగ కుమార్, ఎంప్లాయీ, C/o. కోట కార్తిక్, R/o. Flat No.D3, 3rd Floor, రత్నాంజలి టవర్స్, నూకాలమ్మ గుడి వీధి, రామారావుపేట, కాకినాడ

పై నెంబరు దావాలో 2వ మరియు 3వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.09-03-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V. లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

గ్రామ పంచాయతీ కార్యాలయం- తోటచర్ల
పెనుగంచిప్రోలు మండలం, ఎన్టీఆర్ జిల్లా
టెండరు ప్రకటన తేది : 02-03-2023

ఎన్.టీ.ఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు మండలం, **తోటచర్ల** గ్రామ పంచాయతీ నందు ఈ దిగువ ఉదహరించిన పనులకు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు **(అనగా ది. 01-04-2023 నుండి 31-03-2024)** వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది. **15-03-2023 తేది ఉదయం 12:00 గంటల వరకు** స్వీకరించబడును. అదేరోజు **మధ్యాహ్నం 3.00 గంటలకు** హాజరుకాబడిన టెండరుదార్ల సమక్షములో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు తెరువబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయ పనివేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	పనిపేరు	వ్యక్తుల సంఖ్య	టెండరు ధరావత్తు మొత్తం
1.	నిర్వహణ పనులకు స్వీపరు	1	రూ.1000/-
2.	ఎలక్ట్రీషియన్ మరమత్తు పనులకు	1	రూ.1000/-

గమనిక : 1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ట్రాక్టర్ డ్రైవర్లు టి & టి లైసెన్సు కలిగియుండవలెను. గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును. టెండర్లను స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణం చేతనైనను టెండరు రద్దు చేయుటకు పంచాయతీ సెక్రటరీ గారికి అధికారము కలదు.

సం/- కె.రాములమ్మ, సర్పంచ్, | సం/- బి.ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శి

గ్రామ పంచాయతీ కార్యాలయం- నవాబుపేట
పెనుగంచిప్రోలు మండలం, ఎన్టీఆర్ జిల్లా
టెండరు ప్రకటన తేది : 02-03-2023

ఎస్.టీ.అర్ జిల్లా, పెనుగంచిప్రోలు మండలం, **నవాబుపేట** గ్రామ పంచాయతీ నందు ఈ దిగువ ఉదహరించిన పనులకు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు **(అనగా ది. 01-04-2023 నుండి 31-03-2024)** వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది. **15-03-2023 తేది మధ్యాహ్నం 01:00 గంటల వరకు** స్వీకరించబడును. అదేరోజు **మధ్యాహ్నం 3.00 గంటలకు** హాజరుకాబడిన టెండరుదార్ల సమక్షములో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు తెరువబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయ పనివేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	పనిపేరు	వ్యక్తుల సంఖ్య	టెండరు ధరావత్తు మొత్తం
1.	నిర్వహణ పనులకు స్వీపరు	1	రూ.1000/-
2.	ఎలక్ట్రీషియన్ మరమత్తు పనులకు	1	రూ.1000/-
3.	ట్రాక్టర్ ఆపరేటర్	1	రూ.1000/-

గమనిక : 1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ట్రాక్టర్ డ్రైవర్లు టి & టి లైసెన్సు కలిగియుండవలెను. గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును. టెండర్లను స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణం చేతనైనను టెండరు రద్దు చేయుటకు పంచాయతీ సెక్రటరీ గారికి అధికారము కలదు.

సం/- శ్రీమతి జి.మేరి, సర్పంచ్, | సం/- బి.ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శి

గ్రామ పంచాయతీ కార్యాలయం- సుబ్బాయిగూడెం
పెనుగంచిప్రోలు మండలం, ఎన్టీఆర్ జిల్లా
టెండరు ప్రకటన తేది : 02-03-2023

ఎస్.టీ.ఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు మండలం, సుబ్బాయిగూడెం గ్రామ పంచాయతీ నందు ఈ దిగువ ఉదహరించిన పనులకు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు **(అనగా ది. 01-04-2023 నుండి 31-03-2024)** వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది. **15-03-2023 తేది ఉదయం 11:00 గంటల వరకు** స్వీకరించబడును. అదేరోజు **మధ్యాహ్నం 3.00 గంటలకు** హాజరుకాబడిన టెండరుదార్ల సమక్షములో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు తెరువబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయ పనివేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	పనిపేరు	వ్యక్తుల సంఖ్య	టెండరు ధరావత్తు మొత్తం
1.	నిర్వహణ పనులకు స్వీపరు	1	రూ.1000/-
2.	ఎలక్ట్రీషియన్ మరమత్తు పనులకు	1	రూ.1000/-

గమనిక : 1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ట్రాక్టర్ డ్రైవర్లు టి & టి లైసెన్సు కలిగియుండవలెను. గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును. టెండర్లను స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణం చేతనైనను టెండరు రద్దు చేయుటకు పంచాయతీ సెక్రటరీ గారికి అధికారము కలదు.

సం/- పి.వెంకటేశ్వరరావు, సర్పంచ్, | సం/- బి.ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శి

గ్రామ పంచాయతీ కార్యాలయం- కొళ్ళికుల్ల
పెనుగంచిప్రోలు మండలం, ఎన్టీఆర్ జిల్లా
టెండరు ప్రకటన తేది : 02-03-2023

ఎన్.టీ.ఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు మండలం, **కొళ్ళికుల్ల** గ్రామ పంచాయతీ నందు ఈ దిగువ ఉదహరించిన పనులకు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు **(అనగా ది. 01-04-2023 నుండి 31-03-2024)** వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది. **15-03-2023 తేది మధ్యాహ్నం 02:00 గంటల వరకు** స్వీకరించబడును. అదేరోజు **మధ్యాహ్నం 3.00 గంటలకు** హాజరుకాబడిన టెండరుదార్ల సమక్షములో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు తెరువబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయ పనివేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	పనిపేరు	వ్యక్తుల సంఖ్య	టెండరు ధరావత్తు మొత్తం
1.	నిర్వహణ పనులకు స్వీపరు	1	రూ.1000/-
2.	ఎలక్ట్రీషియన్ మరమత్తు పనులకు	1	రూ.1000/-

గమనిక : 1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ట్రాక్టర్ డ్రైవర్లు టి & టి లైసెన్సు కలిగియుండవలెను. గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును. టెండర్లను స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణం చేతనైనను టెండరు రద్దు చేయుటకు పంచాయతీ సెక్రటరీ గారికి అధికారము కలదు.

సం/- జె.కిషోర్, సర్పంచ్, | సం/- బి.ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శి

గ్రామ పంచాయతీ కార్యాలయం- కొనకంచి
పెనుగంచిప్రోలు మండలం, ఎన్టీఆర్ జిల్లా
టెండరు ప్రకటన తేది : 02-03-2023

ఎన్.టీ.ఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు మండలం, **కొనకంచి** గ్రామ పంచాయతీ నందు ఈ దిగువ ఉదహరించిన పనులకు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు **(అనగా ది. 01-04-2023 నుండి 31-03-2024)** వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది. **15-03-2023 తేది మధ్యాహ్నం 03:00 గంటల వరకు** స్వీకరించబడును. అదేరోజు **మధ్యాహ్నం 3.30 గంటలకు** హాజరుకాబడిన టెండరుదార్ల సమక్షములో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు తెరువబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయ పనివేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	పనిపేరు	వ్యక్తుల సంఖ్య	టెండరు ధరావత్తు మొత్తం
1.	నిర్వహణ పనులకు స్వీపరు	1	రూ.1000/-
2.	ఎలక్ట్రీషియన్ మరమత్తు పనులకు	1	రూ.1000/-
3.	ట్రాక్టర్ ఆపరేటర్	1	రూ.1000/-

గమనిక : 1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ట్రాక్టర్ డ్రైవర్లు టి & టి లైసెన్సు కలిగియుండవలెను. గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును. టెండర్లను స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణం చేతనైనను టెండరు రద్దు చేయుటకు పంచాయతీ సెక్రటరీ గారికి అధికారము కలదు.

సం/- శ్రీమతి జి.దేవి, సర్పంచ్, | సం/- బి.ఏడుకొండలు, పంచాయతీ కార్యదర్శి